TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 199 | ఆదివారం 12-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-



## వియత్నాంలో ఘోర ప్రమాదం

- పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి
- పలువురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స
- విహార యాత్రకు వెళ్లిన తెలుగువాలో పలువురు మృతి
- మృతుల్లో కడప, మచిలీపట్నంలంకు చెందిన వారు
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ..హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు

వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం

2లో

# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

## ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది



- ప్రవాస భారతీయలు కృషి ఇందుకు ప్రధాన కారణం
- న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ

భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభించేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

2లో

## మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

- మధ్యలో ఇతరుల జోక్యం కోరుకోరు
- మీడియాను దూరంగా పెట్టడంపై జర్నలిస్ట్ ప్రశ్న
- విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ జవాబు

2లో

ఆక్లాండ్,జులై 1: ప్రస్తుతం మూడు దేశాల పర్యటనలో భాగంగా న్యూజిలాండ్‌లో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పొలిటికల్ కమ్యూనికేషన్ స్టైల్‌పై అంతర్జాతీయ మీడియా నుంచి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. భారత రాయబార కార్యాలయ అధికారులతో జరిగిన ఓ ముఖాముఖి సమావేశంలో, ఓ స్థానిక జర్నలిస్ట్ నేరుగా దౌత్యవేత్తలను ఉద్దేశించి 'ప్రధాని మోదీ మీడియా సమావేశాలు ఎందుకు నిర్వహించరని ప్రశ్నించారు. దీనికి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి, ప్రముఖ దౌత్యవేత్త రుద్రేంద్ర టాండన్ అత్యంత చాకచక్యంగా స్పష్టమైన సమాధానమిచ్చారు.



### విశాఖ తూర్పు నావికాదళంలో కొలువుదీరిన

## 'మహేంద్రగిరి'

విశాఖపట్నం: మారుతున్న వ్యూహాత్మక పరిస్థితులను దృష్టిలోఉంచుకొని భారత నావికాదళం అప్రమత్తంగా ఉందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ (=ఖుయఅఫ్ష్త్ర ాఆఅస్త్రప్ష్త్ర) తెలిపారు. విశాఖ తూర్పు నావికాదళంలో యుద్ధనౌక ఐఎన్ఎస్ 'మహేంద్రగిరి' కమిషనింగ్ వేడుకకు రక్షణమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యుద్ధనౌకను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

2లో



### పాక్ గ్యాంగ్‌స్టర్‌తో సంబంధాలు..

## 102 మందిపై నిఘా

పాకిస్థానీ గ్యాంగ్‌స్టర్ షాజాద్ భట్టితో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న 102 మందిపై మహారాష్ట్ర ఉగ్రవాద నిరోధక దళం (ఙూ) దర్యాప్తు ప్రారంభించింది. అతడితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ఆచూకీ, కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 58 బృందాలు పని చేస్తున్నాయి.

2లో

# సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ




### విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్‌ఎ-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.



## హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు: అశ్వినీ వైష్ణవ్



2లో

## నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి: హరీశ్‌రావు



వివరాలు 2 లో..

- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని విమర్శ.
- పోలీసు స్టేషన్లు ల్యాండ్ సెటిల్మెంట్లకు అడ్డాగా మారాయని ఆరోపణ.
- షాబాద్‌లో జరిగిన ఆరు హత్యలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని వ్యాఖ్య.

సిద్దిపేట టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పోలీసు స్టేషన్లు కేవలం ల్యాండ్ సెటిల్మెంట్లకు అడ్డాగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. షాబాద్‌లో జరిగిన ఆరు హత్యలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన ఆరు హత్యల ఉదంతం

# బోటు బోల్తా ఘటన..

## భారత ఎంబసీ అధికారులతో మాట్లాడిన మంత్రి లోకేశ్



అమరావతి: వియత్నాంలో పర్యాటక బోటు బోల్తా పడిన ఘటనలో ఏపీ వాసులు మృతి చెందిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వియత్నాంలోని భారత ఎంబసీ అధికారులతో మాట్లాడారు. భాధితులకు తక్షణ సాయం అందేలా చూడాలని కోరారు. ప్రమాదంలో చిక్కుకున్న తెలుగువారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు దిల్లీలోని ఏపీ భవన్ అధికారులతోనూ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వియత్నాంలోని భారత ఎంబసీతో మాట్లాడుతున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో బాధితులకు సాయం అందించాలని లోకేశ్ సూచించారు. బాధితుల సమాచారం కోసం అక్కడి ప్రభుత్వం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. 084 362817930, 084 915523714, 084 334520414, 084 913089165 నంబర్లలో సంప్రదించాలని కోరింది.

2లో

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
12-07-2026

# సంపాదకీయం

## ఇంటా బయటా పితృస్వామ్య బంధనాలే!

'చైతన్య ప్రవంతి' కథన పద్ధతికి పథ నిర్దేశంచేసిన ఆంగ్ల రచయిత్రి వర్జీనియా వూల్ఫ్ 1929లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో విద్యార్థినుల నుద్దేశించి ఒక సుప్రసిద్ధ ప్రసంగాన్ని వెలువరించారు. సాహిత్య ప్రపంచం ఇప్పటికీ ఉటంకించే ఆ ప్రసంగంలో ఆంగ్ల సాహిత్య చరిత్రలో పురుష రచయితల ప్రాబల్యాన్ని గురించి ఆమె ప్రధానంగా ప్రస్తావించారు. పురుష రచయితల ప్రాముఖ్యానికి కారణం జెండర్ వివక్షేనని అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణం, స్వభావరీతుల్లో ఆ వివక్ష అంతర్లీనంగా ఉందని ఆమె పేర్కొన్నారు. పురుష రచయితల సాహిత్య సృజనలు వర్ధిల్లుతున్న విధంగా మహిళలు సృష్టించే సాహిత్య కృతులు సువిఖ్యాతమవ్వాలంటే రచయిత్రులకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలని వాదించారు. 'ఒక మహిళకు ధనరాశులు, సాహిత్య సృజనకు ఆమెకు ఒక సొంత గది ఉండితీరాలని' వర్జీనియా వూల్ఫ్ సుప్రసిద్ధంగా ఉద్ఘాటించారు.

ఆర్థిక భద్రత, సామాజిక హోదా ఉన్న ఉన్నత వంశ సంజాతురాలు వర్జీనియా. వాటితో పాటు తనకున్న అద్భుత అనుకూలతల గురించి ఆమె చెప్పలేదు. తనను ప్రగాఢంగా ప్రేమించే లియోనార్డ్ వూల్ఫ్ ఆమెకు 'దైవమిచ్చిన భర్త'. తన భార్య తనకంటే అనంతంగా ప్రతిభావంతురాలు అని గుర్తించి ఆమె సృజనాత్మక సామర్థ్యాలు సమగ్రంగా వికసించేందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన వివేకశీలి లియోనార్డ్ వూల్ఫ్. అయితే వర్జీనియాను బైపోలార్ డిప్రెషన్ (తీవ్రమైన, నిరాశాజనకమైన మానసిక స్థితి) నుంచి విముక్తం చేయడంలో ఆ ఉదార హృదయుడు విఫలమయ్యాడు. పట్టి పీడిస్తున్న ఆ మానసిక వ్యాధి మూలంగా వర్జీనియా 1941లో ఆత్మహత్య చేసుకున్నారు. తన భర్తకు వదిలివెళ్లిన వీడ్కోలు సందేశంలో వర్జీనియా ఇలా రాశారు: 'నా విషయంలో మీరు ఓర్పు చూపారు. నన్ను అపురూపంగా చూసుకున్నారు. ఒక భర్తగా, తోటి మనిషిగా మీరు చేయగలిగిన దాని కంటే అత్యుత్తమంగా ప్రతి విషయంలోనూ వ్యవహరించారు. నా ఆశలన్నీ హరించుకుపోయాయి, నా మనసు శూన్యమైపోయింది. అయితే మీ మంచితనాన్ని విస్మరించలేను. మీరు ఎంత ఉత్తమ స్వభావులు అనే విషయంలో నాకు ఇప్పటికీ పరిపూర్ణ నమ్మకం ఉన్నది'.

హిందీ రచయిత్రి మన్నూ భండారి స్వీయ చరిత్ర 'ఏక్ కహానీ యే భీ' ఆంగ్లానువాదం 'దిస్ టూ ఈజ్ ఏ స్టోరీ' (ఇది కూడా ఒక కథే)ను చదివినప్పుడు వర్జీనియా వూల్ఫ్ అంతిమ మాటలు, లియోనార్డ్‌తో ఆమె వైవాహిక జీవితమూ గుర్తుకువచ్చాయి. మన్నూ తండ్రి విద్వజ్ఞుడు, తల్లి ఉత్తమ గృహిణి. తనకు హిందీ సాహిత్యాన్ని బోధించిన షీలా అగర్వాల్ చదవడానికి పుస్తకాలు ఇచ్చి, ఆ తరువాత వాటి గురించి తనతో చర్చించేవారని మన్నూ రాశారు. ఆమె గురించి ఇంకా ఇలా రాశారు: 'షీలాజీ నాకు ధైర్యాన్నిచ్చారు, నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. జీవితంలో ఒక దిశానిర్దేశం చేశారు. నా జీవితానికొక అర్థాన్ని కల్పించారు'. మన్నూ భండారి తన స్వీయచరిత్రలో సాహిత్య జీవితం గురించి విశేష శ్రద్ధాసక్తులతో రాశారు. తాను రాసిన నవలలు, కథలు; రచనా శైలులు, రచయితల కలహాలు, విరోధాలు; రచయితల బృందాలు, ముఠాలు వాటి వైనాలు; సాహిత్య జీవితంలో దార్శనిక సంపాదకుల, సాహిత్య పత్రికల పాత్ర తదితర అంశాలను వివరంగా ప్రస్తావించారు. 'మై హార్ గయా' (నేను ఓడిపోయాను) అన్న తన తొలి కథ ఒక పత్రికలో ప్రచురితమయినప్పుడు తాను ఎంతగానో పులకించిపోయానని మన్నూ రాశారు. అటువంటి పులకింపు మరెప్పుడూ జీవితంలో ఎన్నో ముఖ్యమైన సంఘటనల సందర్భాలలో కూడా తనకు కలగలేదని మన్నూ గుర్తు చేసుకున్నారు.

మన్నూ స్వీయచరిత్రలో కొన్ని భాగాలు సాహిత్య, సాహిత్య చరిత్ర విద్యార్థులకు విశేష ఆసక్తి కలిగిస్తాయి. ఇతర భాగాలు ముఖ్యంగా తన వైవాహిక జీవితం గురించిన ఆమె కథనాలు విస్తృతంగా ఆసక్తికరమైనవి. భారతీయ పితృస్వామ్య వ్యవస్థపై ఆమె నిర్మొహమాటంగా వెలుగులు ప్రసరించారు. కలకత్తాలో ఉన్నప్పుడు మన్నూకు సాహిత్య ప్రతిభాశాలి రాజేంద్ర యాదవ్‌తో పరిచయమయింది. ఆ పరిచయం ప్రేమగా పరిణమించింది. ఆ ప్రేమ వివాహంగా రూపుదాల్చింది. భార్యాభర్తలు అయిన కొద్ది కాలానికే ఇరువురమూ ఇక నుంచి సమాంతర జీవితాలు గడుపుదామని రాజేంద్ర ఆమెకు స్పష్టం చేశాడు. 'ఒకే ఇంటిలో ఉంటున్నప్పటికీ మనం మన సొంత బతుకులు బతుకుదాం.. ఒకరి జీవితంలో మరొకరు జోక్యం చేసుకోకుండా స్వతంత్రంగా, స్వేచ్ఛగా వేర్వేరుగా జీవిద్దాం అని రాజేంద్ర నిర్దేశించాడు. మన్నూ నుంచి వీలైనంత ఎక్కువ సమయం తన పురుష స్నేహితులతో ఉబుసుపోక కబుర్లు చెప్పుకునేందుకు లేదా ఇతర మహిళలతో ప్రేమాయణాలు సాగించేందుకే రాజేంద్ర ప్రాధాన్యమిచ్చేవాడు. మన్నూతో వైవాహిక బంధం తెగిపోయే వరకు రాజేంద్ర అనేకానేక ప్రేమాయణాలలో కొనసాగాడు. తన సంసార జీవితం రాజేంద్ర అబద్ధాలు, వంచనలతో గడిచిందని మన్నూ రాశారు.

కలకత్తాలో పదేళ్ల కాపురం అనంతరం ఇరువురూ హిందీ సాహిత్య జగత్తుకు కేంద్రమైన ఢిల్లీకి మారారు. ఢిల్లీ జీవితంలోనే ఇరువురూ తమ సుప్రసిద్ధమైన కథలు, నవలలు రాశారు. ప్రముఖ సాహిత్య పత్రిక 'హాన్స్'కు రాజేంద్ర ఎడిటర్ అయిన తరువాత యువ రచయితలు, రచయిత్రులు సదా ఆయన చుట్టూ పరివేష్ఠితమై ఉండేవారు. సాహిత్య సమాలోచనలతో మునిగి తేలుతుండేవారు. అయితే వారెప్పుడూ మన్నూకు ఇవ్వాల్సిన ప్రాధాన్యాన్ని ఇవ్వలేదు. ఆమె ఇవ్వగలిగేది ప్రేమాభిమానాలు మాత్రమే కదా. ఇది ఆమెకు పెద్దగా మనస్తాపం కలిగించకపోయినప్పటికీ రాజేంద్ర కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం ఆమెను బాగా చికాకుపరిచేది. తాను అనారోగ్యం పాలయినప్పుడు, చివరకు తమ బిడ్డ ఆరోగ్యంగా లేనప్పుడు సైతం రాజేంద్ర తమను ఏ మాత్రం పట్టించుకునేవాడు కాదని మన్నూ రాశారు. ఆ రోజుల గురించి ఆమె ఇంకా ఇలా గుర్తుచేసుకున్నారు: 'మా సంబంధాలు ఉద్రిక్తతతో నిండిపోయి ఉండేవి. అనుక్షణం బాధాకరంగాను అంతులేని వేదన కలిగించేవిగాను ఉండేవి. అయితే భావోద్వేగ ఒత్తిళ్లను కప్పిపుచ్చుకునేలా మా దైనందిన జీవితం కొనసాగింది.

ఒక రచయిత్రిగా తనకు రాజేంద్ర ప్రేరణనిచ్చేవాడని, సాహిత్య వ్యాసంగాలలో ప్రోత్సహించేవాడని మన్నూ అంగీకరించారు. యువ రచయితలతోను, తలపండిన రచయితలతోను అతడి సాహిత్య సమాలోచనలు తనకు ఉత్తేజకరంగా, జ్ఞానదాయకంగా ఉండేవని ఆమె అన్నారు. తన నవలలకు, అనేక కథలకు పేర్లు పెట్టింది రాజేంద్రేనని ఆమె పేర్కొన్నారు. అయినప్పటికీ రాజేంద్ర ప్రతికూల వైఖరులకు, దాడులు, దుర్భాషలకు తాను తరచూ గురవుతుండేదానినని ఆమె రాశారు. రాజేంద్ర ప్రవర్తన తనను ఎంతో బాధించిందని, తన రచనా వ్యాసంగానికి కూడా నష్టం చేసిందని, సాహిత్య సృజనా సామర్థ్యంలో తన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందని మన్నూ భండారి బాధాకరంగా గుర్తు చేసుకున్నారు.

'రాజేంద్ర తనను తాను ఆధునిక ఆలోచనాపరుడుగా, వ్యక్తిగా, రచయితగా ఒక ప్రత్యేకత ఉన్న మనిషిగా భావించుకుంటాడు. అయితే సంసార జీవితంలో భార్య పాత్ర గురించి ఆయన భావాలు విచిత్రమైనవి. జీవిత భాగస్వామి గురించి రచయిత రాజేంద్రకు అటువంటి అభిప్రాయాలు ఉండడం తెలిస్తే అతడి పాఠకులు తప్పక ఉలిక్కిపడతారు. రాజేంద్ర దృష్టిలో భార్య ఒక నర్సులా ఉండాలి. పతి సేవే పరమ ధ్యేయంగా సదా వ్యవహరించాలి. అదీ, ఎటువంటి ప్రతిఫలాలు ఆశించకుండా భర్తకు సేవ చేయాలి. సేవా పరాయణురాలిగా, అదే సమయంలో స్వార్థ రహితురాలిగా ఉండడమే భార్య అనే మహిళ కర్తవ్యం అని అతడు భావించేవాడు అని మన్నూ తిరస్కారపూరిత వైఖరితో రాశారు. తమ రచనా వ్యాసంగాలు, వాటి ఆధారంగా పేరు ప్రతిష్ఠలు సముపార్జించుకోవడానికే ప్రాధాన్యమిస్తూ కుటుంబ బాధ్యతలను పట్టించుకోని, ముఖ్యంగా భార్య అస్తిత్వాన్ని గౌరవించని రచయితల గురించి ఆమె ఇలా గర్హించారు:

'షష్టిపూర్తి చేసుకున్న తరువాతే ఈ రచయితలకు జ్ఞానోదయం కలుగుతుంది. అప్పటివరకు తాము నిర్లక్ష్యం చేసిన భార్యలు వారి జీవితాలలో హఠాత్తుగా అత్యావశ్యకమైన మనుషులు అవుతారు!' త్యాగశీలి, అనురాగశీలి అయిన మహిళకు స్వతస్సిద్ధంగా ఉండే సహన స్వభావంతో మన్నూ చాలాకాలం వ్యవహరించారు. అయితే రాజేంద్ర తీరు ఆమె సహనానికి ఒక నిత్య పరీక్ష అయిపోయింది. ఓర్పు ఇంకెంత మాత్రం వివేకం కాదని విశ్వసించక తప్పని పరిస్థితి ఏర్పడింది. రాజేంద్ర నుంచి విడిపోవాలనే నిర్ణయానికి మన్నూ వచ్చారు. చాలాసార్లు ఆమె ఆ నిర్ణయానికి వచ్చారు. బిడ్డ భవిష్యత్తు గురించి ఆలోచించారు. దాంతో పాటు తాను ఒక బుద్ధిమంతుడిగా వ్యవహరిస్తానని రాజేంద్ర అనేకమార్లు వాగ్దానాలు చేశాడు.

# వియత్నాంలో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని, ఎలాంటి సహాయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. అయితే వారి పూర్తి వివరాలు, స్వస్థలాలు, కుటుంబ సభ్యుల సమాచారం సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత రాయబార కార్యాలయం కూడా వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. బోటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులా, సాంకేతిక లోపమా, లేక మరే ఇతర కారణమా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లోని బంధువులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్ లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది. ప్రమాదానికి గురైన పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం వియత్నాంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేసింది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 18 మంది మరణించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా ఈ విహారయాత్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కిషోర్ భార్య మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారుల సహాయక చర్యలు పూర్తిగా ముగిసిన అనంతరం ఈ వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది. వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగానే బోటు మునిగినట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు: అశ్వినీ వైష్ణవ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు.

యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు.

# బోటు బోల్తా ఘటన..

మొదటి పేజీ తరువాయి

పడవ ప్రమాద ఘటనలో మొత్తం 15 మంది మృతి చెందగా.. 21 మంది అస్వస్థతకు గురయ్యారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ మొబైల్ కంపెనీ భారత్‌కు చెందిన డిస్ట్రిబ్యూటర్ల కుటుంబాలను వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. మొత్తం 250 మందిని తీసుకెళ్లగా.. అందులో ఏపీకి చెందిన 35 మంది, తెలంగాణకు చెందిన 40 మంది ఉన్నారు.

**తెలంగాణలో కంట్రోల్ రూమ్**

మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. బోటు ప్రమాదానికి సంబంధించిన సమాచారం, రాష్ట్రం నుంచి వియత్నాం పర్యటనకు వెళ్లినవారి వివరాలను 9885371189, 7997959754, 9989654807, 7997959779 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ప్రటన విడుదల చేసింది.

**ఎక్స్ వేదికగా స్పందించిన లావా మొబైల్స్**

వియత్నాం ఘటనపై లావా మొబైల్స్ ఎక్స్‌లో ప్రకటన విడుదల చేసింది. భారత్, వియత్నాం ఎంబసీతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. అక్కడున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. " బాధితులు, మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం. వాళ్లకు తగిన సాయం చేసేందుకు మా ప్రతినిధులు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నారు. వియత్నాంలోని హోచి మిన్ నగరంలో భారత రాయబార కార్యాలయం కంట్రోల్ రూం ఏర్పాటు చేసింది. 084 362817930, 084 915523714, 084 334520414 నంబర్లను సంప్రదించండి. ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలను అందిస్తాం" అని లావా మొబైల్స్ తెలిపింది.

## పాక్ గ్యాంగ్‌స్టర్‌తో సంబంధాలు.. 102 మందిపై నిఘా

మొదటి పేజీ తరువాయి

భారత యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి షాజాద్, అతడి సహచరులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, వాట్సప్ వంటి సోషల్ మీడియా వేదికలను ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు వెల్లడించారు. డబ్బు ఆశ చూపి నిరుద్యోగ యువకులను తమ వైపు తిప్పుకొని.. భారత్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ను విస్తరించడానికి కుట్రపన్నినట్లు తెలిపారు. ఆర్మీకి చెందిన సున్నితమైన సమాచారాన్ని సేకరించడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమ ఆయుధాల తరలింపు వంటి చర్యల్లో వీరిని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రయాణం ముమ్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్‌ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సహా ప్రభుత్వ ప్రతినిధులు, లేబర్ పార్టీ నాయకులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-న్యూజిలాండ్ బంధాలకు అక్కడి అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఎన్ఆర్ఐల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

# మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

మొదటి పేజీ తరువాయి

జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ స్పందిస్తూ.. ప్రధాని రాజకీయ వ్యూహాలను ఒక ప్రభుత్వ అధికారిగా తాను ప్రశ్నించలేనని చెప్తూనే, భారతీయ రాజకీయాల నేపథ్యాన్ని వివరించారు. 'ప్రధాని మోదీ పక్కా భారతీయ రాజకీయవేత్త. సాధారణంగా భారతీయ నాయకులు తమ ఓటర్లతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటానికే ఇష్టపడతారు. మధ్యవర్తులు లేదా మీడియా ద్వారా ప్రజలతో మాట్లాడటం కంటే, నేరుగా ప్రజలకే తమ సందేశాన్ని చేరవేయాలని భావిస్తారు' అని టాండన్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఈ 'డైరెక్ట్ కాంటాక్ట్' విధానంలో అద్భుతమైన నైపుణ్యం సాధించారని, అందువల్లే ఆయన భారతదేశంలో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానులలో ఒకరిగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజలు ఆయన విధానాన్ని ఆదరించబట్టే వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చారని దౌత్యవేత్త స్పష్టం చేశారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో ఇలాంటి ప్రశ్నలు రావడం ఇదేం మొదటిసారి కాదు. గత మేలో నార్వే రాజధాని ఓస్లో పర్యటన సందర్భంగా కూడా అక్కడి ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌తో కలిసి మోదీ సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చినప్పుడు..

హెల్ లింగ్ అనే నార్వేజియన్ జర్నలిస్ట్ ప్రధాని మోదీని ఉద్దేశించి 'మీరు జర్నలిస్టుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వరు?' అని బహిరంగంగా అడిగారు. అప్పట్లో ఈ అంశం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

## విశాఖ తూర్పు నావికాదళంలో కొలువుదీరిన 'మహేంద్రగిరి'

మొదటి పేజీ తరువాయి


డ్రోన్లు, సైబర్ దాడుల రూపంలో సవాళ్లు ఎదరయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికంగా ఇంకా బలంగా ఉండేలా నూతన ఆవిష్కరణలకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రక్షణ రంగం మరింత బలోపేతం చేసే దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నాం. అత్యాధునిక, సరికొత్త యుద్ధనౌకలను నావికాదళం సమకూర్చుకుంటోంది. స్వదేశీ నైపుణ్యంతో రూపుదిద్దుకొని సేవలందించేందుకు మహేంద్రగిరి సిద్ధమైంది. శత్రు రాడార్లకు చిక్కకుండా కడలిలో దూసుకుపోవడం దీని ప్రత్యేకత. భవిష్యత్తులోనూ మరిన్ని ఆవిష్కరణలు రాబోతున్నాయి" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## పవన్ త్వరగా కోలుకోవాలని కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే

తిరుపతి: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తిరుపతిలోని అలిపిరి గరుడ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్‌కు శస్త్ర చికిత్స విజయవంతం అయిందన్నారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునే గొప్ప నాయకుడు పవన్ కల్యాణ్ అని కొనియాడారు. శస్త్ర చికిత్స తర్వాత పవన్ త్వరగా కోలుకావాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి



ఆడపిల్లల తల్లిదండ్రులను ఈ ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. అత్యాచార నిందితుడిని అరెస్టు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని, అతడికి బెయిల్ రావటానికి పోలీసులు, ప్రభుత్వం సహకరించిందని ఆరోపించారు.

బెయిల్‌పై వచ్చి ఆరుగురిని హత్య చేయటం దారుణమన్నారు. నిందితుడి నుంచి తమకు ప్రాణహాని ఉందని బాధిత కుటుంబసభ్యులు చెప్పినా పట్టించుకోకపోవటంతోనే ఈ ఘటన జరిగిందన్నారు. నిందితుడిని అరెస్టు చేయటంలో కూడా పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. హత్య జరిగిన సంఘటనాస్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించకపోవటం దారుణమన్నారు. పోక్సో నిందితుడికి సహకారం అందిస్తారా? పరామర్శకు వెళ్లిన మాజీమంత్రులు సబితా ఇందారెడ్డి, సత్యవతి రాథోడ్, పద్మాదేవేంద్రరెడ్డిలను అరెస్టు చేస్తారా.. ఆరు హత్యలు జరిగితే బాధితులను పరామర్శించరా... అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సమావేశంలో భారాస సీనియర్ నాయకులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కోల రమేశ్ గౌడ్ పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**- పాల్గొన్న బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, నాయకులు**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 11

కేంద్రమంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భీమేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన జోడె కోడె మొక్కులను సమర్పించుకున్న అనంతరం, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ.. హిందూ జన సంరక్షకుడు, సనాతన ధర్మ పరిరక్షకుడు అయిన బండి సంజయ్ అన్న నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయన రాష్ట్ర మరియు పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు మరెన్నో సేవలు అందించేలా భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరారు. తదనంతరం కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, కండ్లేపు ముత్యం, వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, మరియు మాజీ ఎంపీపీ బండ మల్లేశం మాట్లాడుతూ.. రాజేశ్వర, భీమేశ్వర స్వామివార్ల దీవెనలతో సంజయ్ అన్న ఆరోగ్యంగా ఉంటూ, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు మరిన్ని శక్తులు పుంజుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.. కేవలం వేములవాడలోనే కాకుండా దేశ, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఎదుగుదలకు బండి సంజయ్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనపై రాజకీయంగా కావాలని నిందలు వేసే ఇతర పార్టీల నాయకులకు ఆ దేవుడే బుద్ధి చెబుతాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర



నాయకులు రేగుల రాజ్‌కుమార్, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్, మహిళా మోర్చా నాయకురాలు రాధిక, డాక్టర్ వెంకన్న, పట్టణ కమిటీ నాయకులు అన్నం నరసయ్య, బిల్ల కృష్ణ, రేడికింది అశోక్, చిక్కుడు మల్లేశం, నామాల శేఖర్, సగ్గు రాహుల్, కిరణ్, హరీష్, అభిషేక్, జగన్నాథం, శ్రీనివాస్, సాయికృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు

**- అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నంది కమాన్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు**

వేములవాడ, జూలై 11 (ప్రజాదివాస్)


వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్రహారం ఆంజనేయ స్వామి దేవాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్, తెలంగాణతో పాటు దేశ



ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం నంది కమాన్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బండి సంజయ్ కుమార్ రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, జింక అనిల్, చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, ఎరుగోకుల రమేష్, చల్ల నరసయ్య, పేరంగాని మల్లేశం, కంసాని రాము, సంజీవరెడ్డి, పడగేల బాబు, నాంపల్లి తిరుపతి, రెడ్డవేని రాజు, పోచంపల్లి భాను, ఎడ్ల హరీష్, చర్ల దేవరాజ్, జింక శేఖర్, లింగంపల్లి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పకడ్బందీగా పూర్తి చేయాలి





**- ప్రణాళిక ప్రకారం ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలి**
**- ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయించాలి**
**- భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ**
**- సీఈఓ తెలంగాణ, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల, జూలై -10 ప్రజా దివాస్

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) లక్ష్యం పకడ్బందీగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ ఆదేశించారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రక్రియ పై ఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ శుక్రవారం సీఈవో తెలంగాణ సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతి, ఫారాల పంపిణీ డిజిటలైజేషన్ పై భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఆరా తీశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ లో వేగం పెంచాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ చూపి ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేస్తున్న పలువురు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి.. వారు అనుసరించిన విధానాలు తెలుసుకున్నారు.జిల్లాల కలెక్టర్లు బీ ఎల్ ఓ లతో మాట్లాడి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు.పనితీరులో వెనుకబడిన బీఎల్ఓలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి సహాయకులను నియమించి.. ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. గడువు తేదీలోగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఆదేశించారు.బీఎల్ఓలకు లక్ష్యం నిర్ణయించి ముందుకు వెళ్లాలి ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ)లకు లక్ష్యం నిర్ణయించి ముందుకు వెళ్లేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధి, గ్రామాల్లో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటర్లు ఫారాలు నింపడంలో సహాయం అందించాలని, వివరాలు పక్కాగా నింపాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఏఈఆర్ఓ లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్/ జూలై 11 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 55 వ జన్మ దిన వేడుకలు వివేకానంద విగ్రహం ముందర కేక్ కట్ చేసి స్వీటు పంచుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, శీలం రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మొర్రాయి పల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, శ్రీనివాస రావు, బాధ నరేష్, కోలా కృష్ణా, కార్తీక్ రెడ్డి, వరి వెంకటేష్, మెంగని మహేందర్, కామెటికారి పద్మ, కట్కం మహేష్, మార్గం వేణుగోపాల్ ,అనిల్ రవి, శ్రావణ్,చంద్రశేఖర్, అజయ్, వినయ్, దీటి సత్తయ్య, భూక్యా మోహన్, రమేష్, అనిల్, పప్పుల శ్రీకాంత్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించిన కొడుకు

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 11



వేములవాడ అర్బన్ మండల పరిధిలోని నాంపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో కీర్తిశేషులు మద్దూరి వెంకటలక్ష్మి జయంతిని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, మధ్యాహ్న భోజనాన్ని వితరణ చేశారు. ఆమె జ్ఞాపకార్థం కుమారుడు విఠల్, కుమార్తెలు మీనా, శిల్ప ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల పిల్లలకు ఇలా సాయం చేయడం అభినందనీయమని ఉపాధ్యాయ బృందం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మద్దూరి వత్సల, ఉపాధ్యాయులు ఉమాదేవి, రజిత, వినయ్ కుమార్, కమలాకర్ రెడ్డి, శైలజ, సన తదితరులు పాల్గొని విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నప్రసాదం పంపిణీ

వేములవాడ /ప్రజాదివాస్ జూలై 11



సమాజ సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాజన్న ఆలయ ఆవరణలో నిరాశ్రయులు, ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులు, వీధి యాచకులకు అన్నప్రసాదం మరియు తాగునీటి బాటిళ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ, దాతల సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలిపారు.తుపాకుల అనిరుద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు తుపాకుల రాజేశ్వరి, సంతోష్ (సిద్దిపేట వాస్తవ్యులు) అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఏద్దండి రాజు దూలం భూమేష్ గౌడ్, మల్కాపురం ప్రశాంత్, రేగుల నిఖిల్ రాజా, మోత్కుపల్లి శ్రీనివాస్, వాసాల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- ప్రణాళిక ప్రకారం లక్ష్యం పూర్తి చేయాలి**
**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల, జూలై -11 ప్రజా దివాస్

రాష్ట్రంలో భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.భూముల రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పలువురు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. రీ సర్వే పురోగతి, ప్రజల నుంచి వస్తున్న స్పందన, ఆయా జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాల పై ఆరా తీశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించామని తెలిపారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వే విధులకు ముందుకు రాని లైసెన్స్ సర్వేయర్లకు సమాచారం చేరవేసి.. ముందుకు రాని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ





అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, మట్టి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోగా రెసిడెన్షియల్ బాలికలకు, 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలో భూముల రీ సర్వే షెడ్యూల్ ప్రకారం సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దానికి కావలసిన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని ఆదేశించారు. నక్ష సర్వే గడువులోగా పూర్తి చేయాలని, దాని సిబ్బందిని సైతం భూముల రీ సర్వే లో వినియోగించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సర్వే ఏడీ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# క్షతగాత్రులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**- మెరుగైన వైద్యం, పండ్లు, పోషకాహారం అందించాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- జీ జీ హెచ్ లో రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు జిల్లా కలెక్టర్ పరామర్శ**

రాజన్న సిరిసిల్ల, జూలై -10 ప్రజా దివాస్





వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద క్షతగాత్రులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మెరుగైన వైద్యం, పండ్లు, పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 10 మంది క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరామర్శించారు. ఏ గ్రామం నుంచి వచ్చారు.. ఎక్కడికి పనికి వెళ్లారని ఆరా తీశారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందిస్తున్న చికిత్సపై జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యంతో పాటు మందులు, చపాతీలు అందించాలని, వారి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. క్షతగాత్రుల బంధువులను పిలిపించి.. ఆరోగ్యం మెరుగైన వారిని స్వగ్రామాలకు పంపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలినా అల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ మహేష్, వైద్యులు, తదితరులు ఉన్నారు.

# సేవా దృక్పథంతో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**- చందుర్తిలో ఘనంగా రక్తదాన శిబిరం**
**- పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

వేములవాడ /ప్రజాదివాస్ జూలై 11



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బండి సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పలువురు యువకులు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తమ ప్రియతమ నాయకుడి పుట్టినరోజున ఇలాంటి సామాజిక బాధ్యతాయుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరంలో బీజేపీ నాయకులు అల్లాడి రమేశ్, మొకిలె విజయేందర్, మార్తా సత్తయ్య, సిరికొండ శ్రీను, పెరుక గంగరాజు, రాజశేఖర్, శిరిడీ మల్లేశం, చారి, లింగారావుతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక యువకులు పాల్గొని రక్తదానం చేశారు.

# కుమారుడితో కలిసి భర్తను చంపిన భార్య .. పెద్దపల్లి జిల్లా తుర్కకాశీపల్లిలో ఘటన

పెద్దపల్లి జిల్లా/ప్రజాదివాస్ జూలై 11




కుటుంబ కలహాల కారణంగా కుమారుడితో కలిసి భర్తను భార్య హత్య చేసింది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తుర్క కాశీపల్లిలో శుక్రవారం జరిగింది. ఎస్సై చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... తుర్కకాశీపల్లికి చెందిన సయ్యద్ గోరేమియా (40), గోరేబీ భార్యాభర్తలు. ఇద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి.గ్రామపెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగినా గొడవలు ఆగలేదు. ఈ నేపథ్యంలో గోరేమియా రెండు నెలల కింద జగిత్యాల జిల్లా మెట్ పల్లికి వెళ్లి అక్కడే ఉంటున్నాడు. మూడు రోజుల కింద కాశీపల్లికి వచ్చి తన తల్లి ఇంట్లో ఉంటున్నాడు. గురువారం రాత్రి భార్యాపిల్లలు ఉంటున్న ఇంటికి వెళ్లగా... దంపతుల మధ్య గొడవ జరిగింది.ఎస్సై చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... తుర్కకాశీపల్లికి చెందిన సయ్యద్ గోరేమియా (40), గోరేబీ భార్యాభర్తలు. ఇద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి.గ్రామపెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగినా గొడవలు ఆగలేదు. ఈ నేపథ్యంలో గోరేమియా రెండు నెలల కింద జగిత్యాల జిల్లా మెట్ పల్లికి వెళ్లి అక్కడే ఉంటున్నాడు. మూడు రోజుల కింద కాశీపల్లికి వచ్చి తన తల్లి ఇంట్లో ఉంటున్నాడు. గురువారం రాత్రి భార్యాపిల్లలు ఉంటున్న ఇంటికి వెళ్లగా... దంపతుల మధ్య గొడవ జరిగింది. తాను ఇంట్లో నుంచి వెళ్లేది లేదని, ఇక్కడే ఉంటానని గోరేమియా పట్టుబట్టడంతో భార్య గోరేబీ, కొడుకు సయ్యద్ అలీ కలిసి బండరాయితో దాడి చేయగా స్థానికులు అడ్డుకున్నారు. అనంతరం వారిద్దరూ బంధువుల ఇంటికి వెళ్లగా... గోరేమియా అక్కడే పడుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున స్థానికులు చూసే సరికే అతడు చనిపోయి కనిపించాడు. మృతుడి తండ్రి మస్తాన్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ స్కూల్ టీచర్ మృతి.

జగిత్యాల జిల్లా /ప్రజాదివాస్ జూలై 11



జగిత్యాల పట్టణంకు చెందిన కావేటీ వెంకన్న కొద్ది రోజుల క్రితం నూకపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయి చికిత్స పొందుతూ నేడు మృతి చెందాడు., మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. జగిత్యాలలో సూర్య గ్లోబల్ స్కూల్, మానస స్కూల్ లో టీచర్ గా పని చేస్తున్నాడు, విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు కన్నీరుమున్నీరయ్యారు.

# జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో కళాశాల బస్సులు, మూడు ఆధునిక ప్రయోగశాలల ప్రారంభం

**– నాణ్యమైన సాంకేతిక విద్య, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహా**

ప్రజాదివాస్
సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కళాశాల బస్సులతో పాటు మూడు ఆధునిక ప్రయోగశాలలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సుల్తాన్‌పూర్ క్యాంపస్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, కొత్త ప్రయోగశాలలు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను మరింత విస్తరిస్తాయని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ రెండు కళాశాలలకు బస్సులను అందించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. దీంతో విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు. కొత్తగా ప్రారంభించిన ప్రయోగశాలల్లో సెమీకండక్టర్ సాంకేతికత, వీఎల్ఎస్ఐ రూపకల్పన, కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ భద్రత వంటి అత్యాధునిక రంగాల్లో విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధికి ఈ ప్రయోగశాలలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో ప్రతిపాదిత క్లాక్ టవర్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి, నిర్మాణ రూపకల్పన, వ్యయ అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. క్లాక్ టవర్



విద్యార్థుల్లో సమయపాలన, క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అలాగే అందోల్‌లో జేఎన్‌టీయూహెచ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల నిర్మాణానికి రూ. 57 కోట్లు మంజూరైనట్లు వెల్లడించిన మంత్రి, భవన నిర్మాణాల రూపకల్పనను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఆర్. పాండు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తోషిబా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్‌గా తప్పెట శంకర్‌కు

ప్రజాదివాస్
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ పదవికి సంబంధించి కొన్ని నెలలుగా నెలకొన్న వివాదానికి ఏఐసీసీ తెరదించింది.
నిన్న ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ఎస్ సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, టీపీసీసీ ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన తప్పెట శంకర్‌కు జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా నియామక పత్రాన్ని అందజేశారు. వైస్ చైర్మన్‌లుగా కొత్తూరు నరహరి, బండమీది తిరుపతిలను కూడా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. గత నాలుగు సంవత్సరాలుగా కొండపాక గ్రామానికి చెందిన కొమ్ము విజయ్ కుమార్ జిల్లా ఎస్సీడిపార్ట్మెంట్ చైర్మన్‌గా కొనసాగారు. ఆయన టర్మ్ పూర్తయిన అనంతరం గత



మే 25 న రిమ్మనగూడ గ్రామానికి చెందిన మల్కగల్ల కరుణాకర్‌ను నియమించారు. అయితే కరుణాకర్ నియామకంపై జిల్లా వ్యాప్తంగా పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తల నుండి అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో జూన్ 24 న రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ తప్పెట శంకర్‌ను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ శంకర్ నియామకం చెల్లదని, కరుణాకరే కొనసాగుతారని గజ్వేల్ మాజీ డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, ప్రస్తుత డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి పేర్కొంటూ మండల స్థాయి చైర్మన్‌లను నియమించారు.
ఈ అంశంపై విజయ్ కుమార్, తప్పెట శంకర్, కొత్తూరు నరహరి, బండమీది తిరుపతి తదితరులు ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో ఏఐసీసీ చివరకు తప్పెట శంకర్‌ను జిల్లా చైర్మన్‌గా ఖరారు చేస్తూ నియామక పత్రాలు అందజేసింది. దీంతో విజయ్ కుమార్ టర్మ్ ముగిసిన తర్వాత కూడా జిల్లాలో పట్టు నిలబెట్టుకున్నారని, పంతం నెగ్గించుకున్నారని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ విద్యార్థుల వినూత్న నిరసన.

**– 10వ రోజు ఉద్యమం ఉధృతం.**

ప్రజాదివాస్
ప్రైవేటు వ్యక్తుల బారి నుంచి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ ను కాపాడుకునేందుకు విద్యార్థుల ప్రారంభించిన నిరసన పది రోజులు దాటిన ఉధృతి తగ్గలేదు. శనివారం రోజు సెలవు రోజు అయినప్పటికీ జర్నలిజం విభాగం విద్యార్థులు, భాషా శాస్త్ర, జ్యోతిష్యం విభాగం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అధిక సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినాదాలు హోరెత్తించారు. తెలుగు యూనివర్సిటీ జోలికి వస్తే ఖబర్దార్ హెచ్చరించారు. విద్యార్థులు గల మెత్తితే.. కబ్జాదారులే పారిపోరా అంటూ జర్నలిజం విద్యార్థులు పాటలు పాడుతూ, వార్తలు చదువుతూ, కవితల రూపంలోనూ తమ నిరసన తెలిపారు. స్టూడియో రూపంలో ఓ సెట్ ను అక్కడే వేసి ఆకట్టుకున్నారు. శనివారం రోజు ముఖ్యంశాలు అంటూ తెలుగు యూనివర్సిటీలో జరుగుతున్న ఉద్యమాలను తెలియజేశారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినదించారు. ఈ






సందర్భంగా సీనియర్ అధ్యాపకురాలు, తెలుగు వర్సిటీతో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉన్న డాక్టర్ షేక్ హసీనా మాట్లాడుతూ.. తమ యూనివర్సిటీ కాపాడుకోవడానికి విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి అందరూ మద్దతు పలకాలి అన్నారు. తెలుగు యూనివర్సిటీ సకల కళలకు, వినూత్న కోర్సులకు నిలయమని చెప్పారు. ఇటువంటి యూనివర్సిటీకి బాచుపల్లి, నాంపల్లి క్యాంపస్ లే కాదు.. ఇంకో క్యాంపస్ ఏర్పాటు చేసినా తక్కువే అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఆవేదనను ఆందోళనను అర్థం చేసుకొని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సరస్వతీ దేవాలయాన్ని, ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదన్నారు. ఇదే యూనివర్సిటీలో విద్యార్థులకు పాఠాలు నేర్పిన జయదీర్ తిరుమలరావు కూడా విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు. ఆద్య కళ అంటే తమకు గౌరవమేనని, దానికి మేం వ్యతిరేకం కాదు కానీ, దయచేసి యూనివర్సిటీ జోలికి రావద్దని విన్నవించారు. తెలుగు యూనివర్సిటీ పరిరక్షణ సమితి భార్యలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిజం, భాష శాస్త్ర, జ్యోతిష్య విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పీహెచ్డీ స్కాలర్లు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ, గర్భనిరోధక సాధనాల వినియోగం పై అవగాహన కార్యక్రమం

ప్రజాదివాస్
ప్రపంచ జనాభా దినోత్సవం-2026 సందర్భంగా జిల్లా వైద్య అండ్ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉన్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవం--2026 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య అండ్ ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డా. ఆనంద్ మాట్లాడుతూ.. "ఆరోగ్యకరమైన తల్లి--శిశు సంక్షేమం కోసం గర్భధారణల మధ్య సరైన వ్యవధి ఎంతో అవసరం. ప్రణాళికాబద్ధమైన కుటుంబ వ్యవస్థ ద్వారా కుటుంబాల ఆరోగ్యం, ఆర్థిక స్థితి, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవం 11-07-2026 నుండి 18-06-2026 వరకు "ఆరోగ్యకరమైన మాతా--శిశు సంక్షేమం కోసం గర్భధారణల మధ్య సరైన వ్యవధి, అనాలోచిత గర్భధారణల నివారణ" అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే "పిల్లల మధ్య సరైన అంతరం ఉంటే, కుటుంబాలు ఆరోగ్యంగా, సమర్థవంతంగా ఎదుగుతాయి" అనే





సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పెరుగుతున్న జనాభా వనరులపై ఒత్తిడిని పెంచి ఆహారం, తాగునీరు, ఆరోగ్యం, విద్య వంటి మౌలిక అవసరాలపై ప్రభావం చూపుతుందని, కుటుంబ నియంత్రణ, గర్భనిరోధక సాధనాల వినియోగం, మాతా--శిశు ఆరోగ్య సేవలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు, అర్హులైన దంపతుల సన్మానం, కుటుంబ నియంత్రణ సేవల ప్రోత్సాహం, ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా



వైద్య శాఖలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు, ఒక్క ఆడపిల్ల తో కుటుంబ నియంత్రణ చేసుకున్న దంపతులకు క్యాష్ ప్రైజ్ (1000/-)అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మరియు కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారులు డా. లావణ్య , డా. గీత, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. గీత, డా. శ్రీదేవి,డా. నాగరాజు,డా. పవన్ రెడ్డి, డా. కౌశిక్, డెమో శ్రీమతి వసంత రెడ్డి, ఉషారాణి, విజయ్ కుమార్, జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్‌గా బండమీది తిరుపతి



ప్రజాదివాస్
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్‌గా కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామానికి చెందిన బండమీది తిరుపతి నియమితులయ్యారు. ఈరోజు ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, టి పి సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బండమీది తిరుపతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు శాసనసభ్యుడు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు శ్రీ మైనంపల్లి హనుమంతరావు, శ్రీ గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ శ్రీ కొమ్ము విజయకుమార్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీ తప్పెట శంకర్ గార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, నిరంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ దళితుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా




ప్రజాదివాస్
సంగారెడ్డి నియోజకవర్గంలోని గణేష్ గడ్డ వినాయక ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు పోచారం రాములు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే, బీజేపీ



తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్వాడ సంగప్ప ముఖ్య అతిథులుగా హాజరై బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది మండల అధ్యక్షుడు పోచారం గిరిధర్, బీజేపీ యువమోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొర్రా ప్రవీణ్ యాదవ్, నాయి కోటి, యాదగిరి, మల్లేశం యాదవ్, కృష్ణ, శ్రీకాంత్, నవీన్, దుర్గ, ప్రశాంతి యాదవ్, అరవింద్ గౌడ్, ముని తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ లో పర్యటించిన ఎమ్మార్వో.

**– ఇంటి ఇంటికి తిరిగి ఓటర్ నమోదు చేయాలని కోరిన బేరీ రాశీచందర్ యాదవ్.**

ప్రజాదివాస్
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియ లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బస్తీలో చాలా మంది నిరుపేదలు నివసిస్తున్నారు. కాబట్టి వారికి చదువు



రాకపోవడంతో ఫారాలు నింపడం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ కాలని అధ్యక్షుడు బేరి రాశీచందర్ యాదవ్ అన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఆయన కోరిక మేరకునేతాజీ నగర్ కాలనీలో ఓటర్ నమోదు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి కాలనీలో పర్యటించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నమోదు చేయాలని బిఎల్ఎ, బిఎల్ఓ లకు వివరించారు. కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు సహకరించాలని, ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తూ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలన్నారు. అవసరమైతే అధికారుల ను పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అధికారి దీపక్ కుమార్, బి ఎల్ ఓ పరమేష్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, బుడగ జంగాల పంతం వెంకటేష్, పంతం శీను, నాగపురి నగేష్ యాదవ్, ఎండి జాఫర్, శివ యాదవ్, మరియు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సభ్యులు కాలనీ పెద్దలు మహిళా సోదరుల యోజన నాయకులు పాల్గొన్నారు ఓటు మన హక్కు ఓటు నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని బేరి రామచందర్ యాదవ్ కోరారు.

# కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన సాయి నందన్ ముదిరాజ్

ప్రజాదివాస్



శేరిలింగంపల్లి డివిజన్, పాపిరెడ్డి కాలనీలోని సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు సాయి నందన్ ముదిరాజ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు , పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను నందినగర్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి ఆశీర్వాదాలను అందుకున్నారు.

# రాబోయే రోజుల్లో బీసీలదే రాజ్యాధికారం - తుప్పతి బిక్షపతి



ప్రజాదివాస్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అగ్రవర్ణాల ఆధిపత్య పాలన కొనసాగుతోందని, ఇక ఆ పరిస్థితికి ముగింపు పలికి బీసీలు రాజ్యాధికారం సాధించే దిశగా ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు తుప్పతి బిక్షపతి పిలుపునిచ్చారు, శనివారం గజ్వేల్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తుప్పతి బిక్షపతి మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జూలై 5న భువనగిరిలో జరిగిన మహాసభ విజయవంతం కావడం బీసీ చైతన్యానికి నిదర్శనమని అన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కులాలకు అతీతంగా బీసీ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ తెలంగాణ రాజ్యాధికార పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల, యువజన, రైతు విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లిలో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాదివాస్



గజ్వేల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను ఈరోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మల్లారెడ్డిపల్లి సర్పంచ్ దాసరి విజయలక్ష్మి యాదగిరి యాదవ్, ఉపసర్పంచ్ సంతోష సత్యనారాయణలతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామస్తులకు రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరేళ్ల బాధితుడు గంధం గోపాల్ అకాల మృతి

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం /ప్రజాదివాస్ జూలై 11



తంగళ్లపల్లి (సిరిసిల్ల) గతంలో జిల్లాలో చోటుచేసుకున్న నేరేళ్ల ఘటన బాధితుల్లో ఒకరైన గంధం గోపాల్ శనివారం అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపాల్ మరణవార్త తెలిసిన వెంటనే మల్లన్న స్పందించి, బాధిత కుటుంబ సభ్యులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. గోపాల్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. గంధం గోపాల్ అంత్యక్రియల ఏర్పాట్లను దగ్గరుండి చూసుకోవాలని సిరిసిల్ల జిల్లా పార్టీ నాయకులను ఎమ్మెల్సీ కోరారు.

# జగదేవ్‌పూర్ పోలీసుల దాడిలో 80 గ్రాముల గంజాయి స్వాధీనం ఇద్దరు అరెస్ట్

ప్రజాదివాస్

జగదేవ్‌పూర్ పోలీసులు చేపట్టిన దాడిలో 80 గ్రాముల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.

**అరెస్టు చేసిన నిందితులు:**

- A-1: చింతకింది అజయ్ కుమార్(20), జగదేవ్‌పూర్ గ్రామం, జగదేవ్‌పూర్ మండలం, సిద్దిపేట జిల్లా
- A-2: బత్రెంకల శశిధర్(25), పీర్లపల్లి గ్రామం, జగదేవ్‌పూర్ మండలం, సిద్దిపేట జిల్లా

పరారీలో ఉన్న నిందితులు:

- A-3: రాయవరం రాజు, జగదేవ్‌పూర్ గ్రామం
- A-4: చక్రి, గజ్వేల్

స్వాధీనం చేసిన వస్తువులు:

గంజాయి 80 గ్రాములు, 2 సెల్ ఫోన్లు, హోండా యాక్టివా -36-వీ-1365, రాయల్ ఎన్ఫీల్డ్ టూ-23-



జు-1147

**కేసు వివరాలు:**

నిందితుల విచారణలో సుమారు నెల రోజుల క్రితం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి ప్యాకెట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటిని తాము వాడుతూ, మిగిలిన వాటిని జగదేవ్‌పూర్, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఒక్కో ప్యాకెట్ రూ.500 చొప్పున విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు.

ఈరోజు శనివారం జగదేవ్‌పూర్ సబ్ స్టేషన్ పరిసరాల్లో గజ్వేల్‌కు చెందిన చక్రికి 10 గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తుండగా పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో చక్రి తన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్‌సైకిల్‌ను అక్కడే వదిలి పరారయ్యాడు. పోలీసులు అజయ్ కుమార్, శశిధర్‌లను అదుపులోకి తీసుకుని గంజాయి, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిందితులను పట్టుకున్న జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్స్ లింగం, బాలకిషన్‌లను ఏసీపీ అభినందించారు.

# గజ్వేల్ పోలీసుల వాహన తనిఖీలో 3 దొంగతనం బైక్‌లు స్వాధీనం ఒకరు అరెస్ట్

ప్రజాదివాస్

గజ్వేల్ పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో దొంగతనం చేసిన 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

**అరెస్టు అయిన నిందితుడు:**

సంపంగి రాజేష్, తండ్రి: పోచయ్య, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: డ్రైవర్, నివాసం: హనుమాన్ టెంపుల్ కాలనీ, షమీర్‌పేట్, మెడ్చల్ జిల్లా

**స్వాధీనం చేసిన బైక్‌ల వివరాలు:**

| SL No. | Crime No & Sec. of law | PS పేరు | వాహన రకం | రిజిస్ట్రేషన్ నంబర్ |
|---|---|---|---|---|
| 1 | Crime No. 955/2025 U/sec. 305(b) BNS | Shamirpet PS | Hero Splendor Plus | AP 28 BS 4572 |
| 2 | 269/2026 U/sec. 303(2) BNS | Gajwel PS | Hero Passion Plus | AP 09 AS 1665 |
| 3 | 272/2026 U/sec. 303(2) BNS | Gajwel PS | Hero Splendor Plus | AP 24 AP 8643 |

**కేసు వివరాలు:**

విచారణలో నిందితుడు గత మూడు సంవత్సరాల నుండి గజ్వేల్ మరియు షమీర్‌పేట్ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపాడు. తేదీ 08-07-2026న ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దొంగతనం చేసిన బైక్‌ను తేదీ 11-07-2026న గజ్వేల్‌లో అమ్మేందుకు వస్తుండగా, గజ్వేల్ పోలీసులు ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితుడు తాను చేసిన దొంగతనాల గురించి ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి చట్టపరమైన విధానంలో 3 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, అరెస్ట్




చేసిన నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, క్రైమ్ సిబ్బందిని గజ్వేల్ ఏసీపీ నర్సింలు అభినందించారు.

# పరిశుభ్రమైన అంజయ్య నగర్ కోసం 'వేస్టేజ్ డ్రైవ్'కు శ్రీకారం.

ప్రజాదివాస్

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డ్ ఆఫీస్ వద్ద శనివారం నిర్వహించిన 'వేస్టేజ్ డ్రైవ్' కార్యక్రమాన్ని డి.ఈ.ఈ రూపా దేవి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఇళ్లలో ఉపయోగం లేకుండా పేరుకుపోయిన పాత ఫర్నిచర్, పరుపులు, కుర్చీలు, ఇతర భారీ వ్యర్థాలను ప్రత్యేక వాహనం ద్వారా సేకరించి తరలించే ఏర్పాట్లు చేశారు. అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ కాలనీలలోని ఇటువంటి భారీ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ మన



ఇల్లు శుభ్రంగా ఉంటే మనకు గౌరవం లభిస్తుంది. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతమైన జీవనం, మంచి ఆలోచనలు, స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడతాయి. పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఇటువంటి వేస్టేజ్ డ్రైవ్‌లను ప్రజలు పూర్తిగా వినియోగించుకొని పాత ఫర్నిచర్, పరుపులు, ఇతర భారీ వ్యర్థాలను రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా ప్రత్యేక వాహనాలకు అప్పగించాలి అని పిలుపునిచ్చారు. అలాగే ప్రతిరోజూ ఇంటి చెత్తను చెత్త సేకరణ వాహనానికే అందించాలని, వీధులు, గల్లీలు, నాలాల వద్ద చెత్త వేయడం వల్ల అపరిశుభ్రతతో పాటు దోమలు, వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుందని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను అలవాటుగా మార్చుకొని, ఇతరులను కూడా పరిశుభ్రత పట్ల చైతన్యపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కాలనీ అధ్యక్షులు నరసింహ సాగర్, కురుమయ్య, మున్సిపల్ సిబ్బంది కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ప్రజాదివాస్

కుషాయిగూడ వార్డు-16 పరిధిలో రూ. 2.30 కోట్ల(రెండు కోట్ల ముప్పై లక్షలు)వ్యయంతో మంజూరు చేసిన బీటీ రోడ్ల బలోపేతం, దెబ్బతిన్న రోడ్ల రీకార్పెటింగ్ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మారుతి ఎన్‌క్లేవ్‌లోని రోడ్డు నంబర్-1 నుండి రోడ్డు నంబర్-13 వరకు, జీహెచ్ఎంసీ ఫ్రీడమ్ పార్క్ నుంచి పోచమ్మ దేవాలయం వరకు, అలాగే వైష్ణవి ఎన్‌క్లేవ్ అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులపై స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే చర్చించారు. రోడ్ల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని, పనులు



నాణ్యతతో, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా రాకపోకలు సులభతరం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ , సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, డప్పు గిరి బాబు, బొడిగే రాజు, కడియాల బాబు, కొల నరేష్, వేణుగోపాల్ రెడ్డి, జైకృష్ణ, సంపత్, శేఖర్, బాలాజీ, కోటి రెడ్డి, సుభాష్, రెడ్డి నాయక్ కాలనీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కాలనీ వాసులు నవీన్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి శివ శంకేర్ గౌడ్, సంతోష్ రెడ్డి, నాగార్జున, జై పాల్ రెడ్డి, రాజేశ్వర్ గుప్త, వీరాబద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ ఉమ్మడి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా చిన్నగాలోల రాజు నియామకం

ప్రజాదివాస్

భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడి గా చిన్నగాలోల రాజును అధిష్టానం నియమించింది. శుక్రవారం బీజేపీ పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనివల్లి శ్రీనివాస్ రెడ్డి రాజు కి నియామక పత్రం అందజేసి అయన మాట్లాడుతూ రాజు లాంటి యువనాయకులు డివిజన్ లోని పార్టీ నాయకులతో కలిసి మెలిసి పని చేస్తూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ లో బీజేపీ జెండా ఎగరవేయాలని తెలిపారు. పార్టీ లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని వివరించారు.అధ్యక్షుడు గా నియమక పత్రం అందుకున్న అనంతరం రాజు మాటాడుతూ తన పై నమ్మకం ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యతను





అప్పగించినందుకు అధిష్టాననానికి ధన్యవాదములు తెలిపి,తప్పకుండ నెరవేర్చి డివిజన్ లో బీజేపీ జెండా ఎగరడవేసేలా కృషి చేస్తానని తెలిపారు.

# బిజెపి వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

ప్రజాదివాస్
కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా భీమేశ్వర ఆలయంలో అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి ప్రీతిపాధ్యమైన జోడీ కోడెమొక్కు సమర్పించుకొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ హిందూ జన సంరక్షకుడు సనాతన ధర్మ పరిరక్షకుడు సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ రాష్ట్ర ప్రజలకు పార్లమెంట్ పరిధి ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కోరుకున్నారు కౌన్సిలర్స్ కుమ్మరి శంకర్ కండ్లేపు ముత్యం వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజ్యం కటకం శ్రీనివాస్ మాజీ




ఎంపీపీ బండ మల్లేశం తదితరులు మాట్లాడుతూ రాజేశ్వర భీమేశ్వర స్వామివారిని సంజయ్ అన్న ఆరోగ్యంగా ఉంటూ రాష్ట్రంలో పార్టీ అధికారంలకు తెచ్చేలా వారికి బలాన్ని ఇచేలా దీవించాలని కోరుతున్నామని అన్నారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ కేవలం వేములవాడ లోనే కాకుండా భారతదేశం మరియు రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఎదుగుదలకు ఎంతగానో కృషి చేస్తున్న బండి సంజయ్ గారి పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా భీమేశ్వర స్వామిని వారికి వారి కుటుంబానికి ఆరోగ్య సిరిసంపదలు మరెన్నో సేవలు చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుకున్నామని అన్నారు కావాలని వారిపై నిందలు వేసే ఇతర పార్టీల వారికి దేవుడే బుద్ధి చెప్తాడు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్ జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ మహిళ మోర్చ రాధిక డాక్టర్ వెంకన్న పట్టణ కమిటీ నాయకులు అన్నం నరసయ్య బిల్ల కృష్ణ రేడికింది అశోక్ చిక్కుడు మల్లేశం నామాల శేఖర్ సగ్గు రాహుల్ కిరణ్ హరీష్ అభిషేక్ జగన్నాథం శ్రీనివాస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జగదేవ్‌పూర్ పోలీసుల దాడిలో గంజాయి స్వాధీనం ఇద్దరు నిందితులు అరెస్ట్.

ప్రజాదివాస్
జగదేవ్పూర్ సబ్ స్టేషన్ పరిసర ప్రాంతంలో గంజాయ్ విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేసిన నిందితులు:
1: చింతకింది అజయ్ కుమార్( 20) , నివాసం: జగదేవ్‌పూర్ గ్రామం, జగదేవ్‌పూర్ మండలం, సిద్ధిపేట జిల్లా.
2: బర్రెంకల శశిధర్ (25),నివాసం: పీర్లపల్లి గ్రామం, జగదేవ్‌పూర్ మండలం, సిద్ధిపేట జిల్లా.

**పరారీలో ఉన్న నిందితులు:**
3: రాయవరం రాజు, జగదేవ్‌పూర్ గ్రామం.
4: చక్రి, (గజ్వేల్)

**స్వాధీనం వివరాలు :**
గంజాయి 80 గ్రాములు
రెండు చరవాణిలు
హోండా యాక్టివా టీఎస్-36-డబ్ల్యు-1365
రాయల్ ఎన్ఫీల్డ్ టీఎస్-23-ఇ-1147

**కేసు వివరాలు:**



విచారణలో నిందితులు సుమారు నెల రోజుల క్రితం మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగ్‌పూర్‌కు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి ప్యాకెట్లు కొనుగోలు చేసినట్లు, వాటిని తమలో పంచుకొని కొంత గంజాయిని సేవిస్తూ, మిగిలిన వాటిని జగదేవ్‌పూర్, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఒక్కో ప్యాకెట్ రూ.500 చొప్పున విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. శనివారం రోజున చింతకింది అజయ్ కుమార్, బర్రెంకల శశిధర్, లు గజ్వేల్‌కు చెందిన చక్రికి 10 గంజాయి ప్యాకెట్లు జగదేవపూర్ సబ్ స్టేషన్ పరిసరాల్లో విక్రయిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేయగా, చక్రి తన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్‌ను అక్కడే వదిలి పరారయ్యాడు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని చట్టపరమైన విధానంలో గంజాయి మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గజ్వేల్ ఏసిపి నర్సింలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా చట్టరీత్యా నేరమని, అటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. నిందితులను పట్టుకొనుటకు కృషి చేసిన జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ లింగం, బాలకిషన్ ను ఏసీపీ అభినందించారు.

# ఘనంగా జనగామ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.

**- పి ఆర్ ఆర్ సేవా సమితి ఆధ్వర్యంలోమెగా రక్తదాన శిబిరం విజయవంతం.**

ప్రజాదివాస్
జనప్రియనేత, విద్యాప్రదాత, ఆరోగ్యప్రదాత, జనగామ నియోజకవర్గ శాసన సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం వేడుకలు చేర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పి ఆర్ ఆర్ సేవా సమితి, తెలంగాణ మరియు బీఆర్ఎస్ చేర్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో చేర్యాల చుట్టుపక్కల గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యే అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని స్థానిక అంగడి బజార్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో పల్లా అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ ప్రియతమ నేత జన్మదినం సందర్భంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా... పి ఆర్ ఆర్ సేవా సమితి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... ప్రజా నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి సుదీర్ఘకాలం, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండేలా ఆ దేవుడు దీవించాలని ఆకాంక్షించారు. అటు.. ఎమ్మెల్యే గారి జన్మదినం రోజున ఏదైనా మంచి పని చేయాలనే సంకల్పంతో అత్యవసర పరిస్థితుల్లో నలుగురికి ఉపయోగపడేలా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు రక్తం ఇవ్వడం వల్ల తమ శరీరానికి ఎలాంటి నష్టం జరగదని, కానీ,



ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తం దొరకడం ఆలస్యమైతే ప్రాణాలు పోతాయని సూచించారు. ప్రజలు రక్తదానంపై అపోహలు వదిలేసి, ప్రాణదాతలుగా మారాలని పి ఆర్ ఆర్ సేవా సమితి సభ్యులు ఏనుగుల నితీష్ కుమార్, కొట్టె గణేష్, కొట్టె హేమంత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు బీఆర్ఎస్ పట్టణ శాఖ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎరుకల ఉద్యమకారులను గుర్తించండి.

**- జీవో నెంబర్ 631 ప్రకారం న్యాయం చేయాలి.**
**- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు..**

ప్రజాదివాస్
జీవో నెంబర్ 631 ప్రకారం తెలంగాణ ఎరుకల ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. శనివారం సెక్రటేరియట్ వద్ద ఉన్న ఉద్యమకారుల దీపం కార్యాలయంలో గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు, ఎమ్మెల్సీ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాముల్ నాయక్ ను తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం లోకిని రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు రాజకీయ జేఏసీ తోపాటు వివిధ రాజకీయ పార్టీలతో కలిసి ఎరుకల కులస్తులు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెగించి వంట వార్పు, మిలియన్ మార్చ్, ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు అరెస్టులకు గురయ్యామని తెలిపారు. సాధించిన తెలంగాణలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎరుకల ఉద్యమకారులను గుర్తించలేదని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన



మాకు న్యాయం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించడం కోసం కమిటీ వేయడానికి స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూతాడి రవికుమార్, కోనేటి నరసింహ, కూతాడి సాయి, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కాకతీయలో ఘనంగా కల్చరల్ ఫెస్ట్




ప్రజాదివాస్
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఊహాశక్తిని ఉపయోగించి, కొత్త కొత్త వస్తువులను తయారు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వల్ల చేతి పనిలో నైపుణ్యం, ఏకాగ్రత, సహనం, ఆత్మవిశ్వాసం విద్యార్థుల్లో పెరుగుతాయని తెలిపారు. కాకతీయ విద్యార్థులు రంగు కాగితాలతో బ్యాగులు, పూలు, ఫోటో ప్రేములు, సీతాకోకచిలుకలు, వివిధ రకాల ఆకృతలను కలిగిన వస్తువులను తయారు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన లిఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ను పరిశీలించి అందంగా తయారు చేసిన విద్యార్థులను అభినందించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆదరించి అభిమానించే గుణం కేవలం భారతీయులకు మాత్రమే..

**- ఒక గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం భద్రాది.**
**- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**

ప్రజాదివాస్
సనాతన ధర్మం ప్రకారం ఆదరించి అభిమానించే గుణం కేవలం భారతీయులకు మాత్రమే ఉందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్



కుందారం గణేష్ చారి అన్నారు. ఇలాంటి భారతదేశంలో పుట్టడం భారతీయుల అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. శనివారం భద్రాది లోని శ్రీరామచంద్రుని కుందారం గణేష్ చారి తన కుటుంబ సభ్యులతో కలిసి కళ్యాణం నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఒక్క గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం భద్రాది శ్రీ రామచంద్ర స్వామి సన్నిధి అని అన్నారు. యుగయుగాలకు మానవులకు ఆదర్శం శ్రీరామచంద్రుడు అని పేర్కొన్నారు. భారతదేశంలో సనాతన ధర్మాన్ని అభివృద్ధి పరుస్తూ దేవాలయాలను దర్శిస్తూ హిందూ సంప్రదాయాన్ని పాటిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత సంస్కృతిని ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, సాయి కృష్ణ, జ్ఞానోదర, బ్రహ్మచారి, ఉమాదేవి, శ్రీకాంత్, సుచారిత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో కనిపిస్తోంది



ప్రజాదివాస్
రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి కృషితో చివరి దశకు చేరుకున్న వేములవాడ పట్టణ మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు నేడు బ్రిడ్జి నిర్మాణంలో కీలకమైన చివరి స్లాబ్ పనులు కొనసాగుతున్నాయి ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు త్వరలోనే తెరపడనుంది...రాకపోకలకు మరింత సౌలభ్యం, వేములవాడ అభివృద్ధికి మరో బలమైన వారధిగా వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ మూడవ బ్రిడ్జి నిలవనుంది

# ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం..

ప్రజాదివాస్




గన్నేరువరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ఎంఈఓ రామయ్య శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ రంగనవేణి లచినర్సు తో కలిసి పిల్లలను ఒళ్ళో కూర్చోబెట్టుకుని అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పాఠశాలలో చదువుతోపాటు ఆట వస్తువులను, పిల్లలను ఆకర్షించేలా వివిధ పెయింటింగ్ లతో కూడిన బొమ్మలు, ఫర్నిచర్ లని ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రీ ప్రైమరీలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శిరీష, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ స్వప్న, ఆయా శ్రీవాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రక్తం ఇచ్చి ప్రాణం పోయడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదు

ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా బొద్దుల .సత్యనారాయణ కి దీ –జవ బ్లడ్ అవసరమని తెలియగానే వెంటనే స్పందించిన " దీ – జవ " బ్లడ్ రక్తదాత మోకేనపల్లి.జగన్ 4 వ సారి రక్తదానం చేయడం జరిగింది. సమాజ సేవలో ముందున్న మోకేనపల్లి.జగన్ గంభీరావుపేట నుండి వచ్చి రక్తదానం చేయడం జరిగింది. వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ అధ్యక్షులు లింగంపెల్లి.ప్రేమ్ కుమార్ కి పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియాజేశారు. సిరిసిల్ల వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ ఫౌండర్ ఆకారపు సుధాకర్ , వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ అధ్యక్షులు లింగంపెల్లి.ప్రేమ్ కుమార్ , బ్లడ్ బ్యాంకు బృందం చంద్రశేఖర్ ,రఘు పాల్గొన్నారు.




# రేషన్ బియ్యం నాణ్యతపై తక్షణ విచారణ జరిపించాలి మహమ్మద్ ముజాహిద్



ప్రజాదివాస్

కొరుట్ల పట్టణం పరిసర ప్రాంతాల్లో రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం నాణ్యతపై ప్రజల నుంచి తీవ్ర ఫిర్యాదులు అందుతున్నాయి. సన్నం బియ్యం పేరుతో పంపిణీ చేస్తున్న బియ్యంలో అధికంగా కన (విరిగిన బియ్యం) ఉండడంతో నాణ్యత లోపించిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక కిలో రేషన్ బియ్యంలో సుమారు పావు కిలో వరకు కన వస్తోందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. జిల్లా కలెక్టర్, పౌర సరఫరాల శాఖ అధికారులు వెంటనే అన్ని రేషన్ దుకాణాలను తనిఖీ చేసి, బియ్యం నాణ్యతపై సమగ్ర విచారణ చేపట్టాలి. నాసిరకం లేదా నాణ్యతలేని బియ్యం పంపిణీ జరిగినట్లు తేలితే సంబంధిత రేషన్ డీలర్లు మరియు బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం ప్రకటించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన రేషన్ బియ్యం ప్రతి లబ్ధి దారునికి అందేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము.మహ్మద్ ముజాహిద్ రాష్ట్ర కార్యదర్శి, సమాజ్వాది పార్టీ – – తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తూ ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడిని అరి కట్టకపోతే మరో ఉద్యమం తప్పదు

– (బీసీ హక్కుల సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాలు ప్రజాసంఘాల ఉద్ఘఘటన)





ప్రజాదివాస్

రాష్ట్రంలో విద్యార్థుల తరఫున ప్రైవేటు కళాశాలలకు చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించని ఎడల బషీర్బాగ్ తరహాలో విద్యార్థులతో కలిసి మరోఉద్యమం వస్తుందని వామపక్షాలు ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. వరంగల్ శివనగర్ తమ్మెర భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ సీపీఎం ఎం సి పి ఐ యు ఎం ఎల్ పార్టీల నేతలు తెలంగాణ రైతు సంఘం ఏఐటియుసి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ తెలంగాణ రజక సంఘం పాల్గొన్నాయి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించకుండా గత ప్రభుత్వ లాగానే విద్యార్థుల ఎడల పక్షపాత వైఖరితో వ్యవహరిస్తుందన్నారు కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం విద్యా శాఖకు మంత్రిని కూడా నియమించలేదన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలవారీగా నైనా చెల్లిస్తూ విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడవలసింది పోయి జీవో నెంబర్ 9 తెచ్చి విద్యార్థుల జీవితాలతో చలగాటాలు ఆడుతున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శులు షేక్ బాష్మియా పనాస ప్రసాద్ లు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజులు అటు ప్రభుత్వము చెల్లించక ఇటు విద్యార్థులు చెల్లించక ప్రైవేటు కళాశాలలో ఎలా మనుగడ సాధిస్తాయని ప్రశ్నించారు. ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను ఫీజులు అడగకూడదని జీవో నెంబర్ 9 తెస్తే ఆ జీవో మీద ప్రైవేట్ కళాశాలలు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చాయన్నారు మళ్లీ ప్రభుత్వం స్టే వికెట్ పిటిషన్ వేసి జులై 31 వరకు కొంత ఆగస్టు 15 వరకు మరికొంత విడుదలుగా విధులు కేటాయిస్తామని హైకోర్టుకు హామీ ఇవ్వడం వినడానికి బాగానే ఉంది కానీ ఇది అమలు జరగకపోతే ప్రైవేట్ కళాశాల యాజమాన్యం కచ్చితంగా విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తాయన్నారు. వేలు లక్షల రూపాయలు చెల్లించలేని ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎం సి పి ఐ యు నగర కార్యదర్శి మాలోత్ సాగర్ మాట్లాడుతూ దేశంలో ప్రైవేట్ విద్య మీద 13 లక్షల కోట్ల వ్యాపారం నడుస్తుందన్నారు ఇది భారతదేశ ప్రభుత్వ బడ్జెట్లో సగానికి మించి ఉందన్నారు అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో కూడా విద్యను ప్రభుత్వమే అందిస్తుండగా హిందూ మతం పేరుతో పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల పిల్లలకు విద్యను అందించకుండా కుట్ర చేస్తున్నాయన్నారు .సిపిఎం జిల్లా నాయకులు దుర్గయ్య ఎంఎల్ నాయకులు ఏ యాదగిరి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ సర్కార్ విద్యను చంపే కుట్రను చేస్తుందన్నారు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా శరత్ సుధీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ టీచర్లకు ప్రైవేటు విద్యాసంస్థలలో శిక్షణ ఇస్తున్నదనీ దీన్నిబట్టి ప్రభుత్వ విద్యారంగం మీద ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు ఏఐటీయూసీ రైతు సంఘం నేతలు గన్నార రమేష్ సోమిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్ డొనేషన్ యూనిఫామ్ నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాల పేర్లతో పిల్లల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు ఒకటి నుండి పదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఒకే యూనిఫామ్ ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వమే ప్రైవేటు పాఠశాల ద్వారా విద్యార్థులకు అందించాలన్నారు నోట్బుక్స్ పాఠ్యపుస్తకాలు ఉచితంగా సరఫరా చేయాలన్నారు లేనియెడల ఆగస్టు 15 తర్వాత నుంచి వరంగల్ కేంద్రం నుండే మరో ఉద్యమానికి అన్ని తరగతుల ప్రజలను సన్నద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు ఈ సమావేశంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి మేకల రవి,చెలుకల రాజు,పరికిరాల రమేష్, చంద్రశేఖర్,గణేష్, బొడ్డుపల్లి సాయిలు, దామెర కృష్ణ,శైలజ, యాకూబ్,పాషా,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును వ్యతిరేకించిన బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు..కొమ్మెట రాజన్న

ప్రజాదివాస్

1). ఇది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ.., రైతుల సమస్యలను గాలికి వదిలేసి ..! కౌలు రైతుల నడ్డి విరిచి..! కాళేశ్వరం కూలిపోతుందని అబద్ధపు మాటలు చెప్పుకుంటూ పూటకోక్క మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తోటి సామంత మంత్రులు ఇచ్చిన హామీలపై పనిచేయడం మానేసి కాళేశ్వరం పేరుతో కాలయాపన తప్ప చేసిందేమీ లేదు గోదావరి జలాల నీళ్లు ఎటు పోతున్నాయో..! రాష్ట్ర ప్రజలందరూ మిమ్మల్ని గమనిస్తున్నారు.. నీ మనవడికి పూరీలు వేసి తిన పెట్టే ప్రేమ తెలంగాణ రైతన్న మీద



లేకపాయే..! మీ భాష మీరు మాట్లాడుతున్న తీరును ఈనాటి యువతరం పిల్లలు మహిళలు ప్రజలు., ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు వింటరు అనే సోయి లేకుండా..! ఓడిపోతామనే ఫ్రస్ట్రేషన్ లో మాట్లాడుతున్నారు.. కెసిఆర్ ని కేటీఆర్ ని హరీష్ రావు ని తిట్టడానికి సభ పెట్టుకున్నట్లు ఉందని తెలంగాణ ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారు..,మళ్ళీ గెలుస్తామని పగటి కలలు కంటున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి..,2029 లో కెసిఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటామని తెలియజేస్తున్నాం జై తెలంగాణ జై కేటీఆర్

21

# గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలని రవి గౌడ్ డిమాండ్




ప్రజాదివాస్

గురుకుల విద్యాసంస్థల్లో తరచూ చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజ పై తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై ఫైర్ అయినా కంచర రవి గౌడ్
ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మున్ననూరు ప్రాజెక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకులంలో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఆహార నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి గురుకులంలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని బీఆర్ఎస్వీ తీవ్రంగా ఖండిస్తోందని, గురుకుల విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,. మట్టి శ్రీనివాస్. సబల శేఖర్. బల్యాల ప్రవీణ్. బక్కని వేణు గోపాల్ యాదవ్. ఎస్.కె జూనియర్. శివ. అనురాగ్. తదితరులు పాల్గొన్నారు